# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 08.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,989.00 | 35 °C | సంపుటి:3 | సంచిక:187

www.vishalabharati.com

## పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాం

- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు ప్రెస్ మీట్
- వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి
- మహిళలను గౌరవిస్తున్న రీతిలో సిందూర్ పేరు





విశాలభారతి, స్టేట్ బ్యూరో: పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు

..మిగతా 3 లో

# అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్

## ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులు

- పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం
- ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా దాడులు
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం
- మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడులు
- పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు వెల్లడించిన ఆర్మీ
- భారత్ దాడులు యుద్ధ చర్యలు
- పాకిస్థాన్ ప్రధాని షెహబాద్ షరీఫ్
- సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం
- శ్రీనగర్, జమ్ము, అమృత్సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలు భారత్ మూసివేత



విశాలభారతి, స్టేట్ బ్యూరో: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ చేపట్టి మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. క్షిపణులతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్ర దాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు

..మిగతా 2 లో

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడండి..

- ఆర్మీ, పోలీసు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర అత్యవసర విభాగాలతో సీఎం సమీక్ష
- ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ అభ్యాస్ నేపథ్యంలో శిక్షణ
- అత్యవసర సర్వీసులు అందించే విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులు రద్దు
- మంత్రులు, అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలి
- అధికారులకు సీఎం రెవంత్ ఆదేశం
- సైన్యానికి మద్దతుగా నేడు ర్యాలీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ అభ్యాస్ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్మీ, పోలీసు,

..మిగతా 2 లో



## హనుమంతుడే ఆదర్శం

- మోదీ మార్గదర్శకత్వంలో భారత సాయుధ దళాలు అందరినీ గర్వపడేలా చేశాయి
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

2 లో

## పక్కా ప్లానింగ్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం

- అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలు ధ్వంసం చేశాం
- జమ్ముకశ్మీర్ అభివృద్ధి అడ్డుకోవాలనే పహల్గాం దాడి
- విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి,
- వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్
- తొలిసారి మహిళా అధికారులు



..మిగతా 2 లో



## భారత ఆర్మీకి పూర్తి మద్దతు

- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే
- ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం

..మిగతా 2 లో


## భారత సరిహద్దులో పాకిస్థాన్ కాల్పులు

- ఈ కాల్పుల్లో సుమారు 8 మంది పౌరులు మృతి
- 4 గురు సైనికులు కూడా గాయాలు
- సెలవుల్లో ఉన్న సిబ్బంది వెంటనే వెనక్కి రావాలి
- ఆర్మీ బలగాలను చూసి గర్వపడుతున్నా
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



విశాలభారతి, స్టేట్ బ్యూరో: పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాలను భారత్ సైన్యం ధ్వంసం చేసిన తర్వాత పాకిస్థాన్ చేస్తున్న చర్యలపై కేంద్రం అప్రమత్తమైంది. భారత సరిహద్దులో పాకిస్థాన్ జరుపుతున్న కాల్పులను ధీటుగా ఎదుర్కొనేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెంటనే వెనక్కి రప్పించాలని పారా మిలటరీ బలగాలకు కేంద్ర హోంమంత్రి

..మిగతా 3 లో



## ఉగ్రవాదుల ఏరివేత ఇంతటితో ఆపొద్దు


- భారత సైనికులకు ఆమె కృతజ్ఞతలు
- మృతుడు, నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి నర్వాల్

2 లో

## కర్రెగుట్టలో భారీ ఎన్కౌంటర్

### 22 మందికిపైగా మావోయిస్టులు మృతి

- మావోయిస్టుల ఏరివేతనే లక్ష్యంగా గత వారం రోజులుగా కర్రెగుట్టలో నే సాయుధ బలగాలు
- గుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు సహా 1000 మందికి పైగా మావోలు ఉన్నట్లు సమాచారం
- దీంతో 24వేల మంది బలగాలు కర్రెగుట్టవైపు దూసుకెళ్తున్నాయి.
- ఒక మహిళ మావోయిస్టు కూడా
- ఆమె నుంచి 303 రైఫిల్‌ను స్వాధీనం



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ఛత్తీస్గఢ్లో మళ్లీ కాల్పులు కలకలం రేపాయి. బిజాపుర్ జిల్లా లోని కర్రెగుట్ట పర్వతాల సమీపంలో భద్రతా బలగాలు జరిపిన ఎన్కౌంటర్లో 22 మందికిపైగా మావోయిస్టులు మృతిచెందారు. ఈ మేరకు పోలీసులు

..మిగతా 2 లో



## సిడబ్ల్యుసి ఛైర్మన్ అతుల్ జైన్ తో మంత్రి ఉత్తమ్ భేటీ

- మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై చర్చ
- అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ
- ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ అన్వేషిస్తున్నాం

## దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు బుధవారం దేశవ్యాప్తంగా 'ఆపరేషన్ అభ్యాస్' కింద సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఇందులో భాగంగానే అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. దేశ రాజధాని నగరం ఢిల్లీతో సహా గుజరాత్, బిహార్, యూపీ తదితర రాష్ట్రాల్లో కొంత సమయం పాటు కరెంటు నిలిపివేసి మాక్ డ్రిల్స్ నిర్వహించారు. గ్రిడ్ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో, వివిధ సమయాల్లో ఈ మాక్ డ్రిల్ చేపట్టారు.దేశ రాజధాని ఢిల్లీలో రాత్రి 8 గంటల నుంచి 8.15 వరకు విద్యుత్ సరఫరా (పవర్ బ్లాక్‌అవుట్) నిలిపేశారు. దీనికి సహకరించాలంటూ అంతకుముందే స్థానికులకు ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్డీఎంసీ) విజ్ఞప్తి చేసింది. అయితే ఈ డ్రిల్ నుంచి ఆస్పత్రులు, డిస్పెన్సరీలు, రాష్ట్రపతిభవన్, ప్రధానమంత్రి కార్యాలయం, మెట్రో స్టేషన్లు, తదితర ముఖ్య ప్రదేశాలను మినహాయించారు. బిహార్ రాజధాని పట్నాలోనూ బుధవారం బ్లాక్‌అవుట్ పాటించారు. రాత్రి 7 గంటల నుంచి 10 నిమిషాల పాటు కరెంటును నిలిపివేశారు. ఆరు జిల్లాల పరిధిలోని నగరాల్లో విద్యుత్ నిలిపివేశారు. దీనితో అత్యంత రద్దీగా ఉండే డాక్ బంగ్లా ప్రాంతంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. గుజరాత్‌లోనూ రాత్రి 7.30 నుంచి 8.30 మధ్య పవర్ బ్లాక్‌అవుట్ పాటించారు. రాంచీలోని కొన్ని ప్రాంతాల్లోనూ కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని శిమ్లాలోనూ మాక్ డ్రిల్ చేశారు.



## సిడబ్ల్యుసి ఛైర్మన్ అతుల్ జైన్ తో మంత్రి ఉత్తమ్ భేటీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరురంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై "జాతీయ డామ్ సంరక్షణ సంస్థ"(ఎన్.డి.ఎస్.ఏ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇంకా.. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి చూస్తే.. సమ్మక్క, సారక్క, పాలమూరురంగా రెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశం కూడా ఉంది. అనంతరం సమావేశం గురించి ఉత్తమ్ వివరాలు వెల్లడించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీ లను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్.. ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డిపిఆర్ లో చూపెట్టిన స్థలం వేరు, ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ , సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్సీ సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కి 90 టీఎంసీలు నీటి కేటాయింపులు చేశారు. మొదటి ఫేస్ కింద వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ కొంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని కోరాం." అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

# అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్

తరువయాయి భాగం

చేసినట్లు వెల్లడించింది. అయితే దాడులు ఏయే ప్రాంతాల్లో చేశారనే విషయాన్ని ఇండియన్ ఆర్మీ వెల్లడించలేదు. మరోవైపు, దాడుల నేపథ్యంలో శ్రీనగర్, జమ్ము, అమృత్సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలు భారత్ మూసివేసినట్లు తెలుస్తోంది. దాడులపై పాకిస్థాన్ ప్రధాని స్పందనభారత్ దాడులు యుద్ధ చర్యలని పాకిస్థాన్ ప్రధాని షెహబాద్ షరీఫ్ అన్నారు. "మోసపూరిత శత్రువు పాక్లోని 5 ప్రాంతాల్లో దాడులు చేసింది. ఈ చర్యలకు పాక్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాకిస్థాన్ సైన్యం వెంట దేశమంతా ఉంది. ల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్‌లో అన్నారు.



పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై చేసిన దాడులను ఆ దేశం ధ్రువీకరించింది. దీనిపై పాక్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ కూడా ఈ ఘటనపై స్పందించారు. పాకిస్థాన్లోని కొట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్టు పాక్ ఆర్మీ తెలిపింది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని చెప్పారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికారు. పాకిస్థాన్ ప్రధాని ప్రకటన తర్వాత ఎల్ఓసీ వెంబడి పూంచ్, రాజౌరి సెక్టార్లలో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడిందిత. దీంతో భారత్ సైన్యం కూడా దీటుగా కాల్పులు ప్రారంభించింది. దీంతో సరిహద్దుల్లో ఉద్రక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తోయిబాకు కేంద్రంగా ఉంది. ఇక పాక్ పంజాబ్ ప్రావిన్స్లోని బహవల్పూర్లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్‌ఏ మహ్మద్ హెడ్ క్వార్టర్స్ ఉంది.

భారత్ చేసిన మెరుపు దాడులతో పాకిస్థాన్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్కోట్ విమానాశ్రయాలను 48గంటల పాటు మూసివేసినట్లు సమాచారం.

బుధవారం ఉదయం 10.30 గంటలకు పాకిస్థాన్ ప్రధాని జాతీయ భద్రతా కమిటీతో భేటీ కానున్నారు. మరోవైపు, దాడుల తర్వాత భారత్ కూడా అలర్ట్ అయింది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా ఎన్ఎస్ఏ మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల వివరాలను ఆయనకు వివరించారు. భారత్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ అలర్ట్ అయ్యాయి. పాక్ ఎలాంటి దుస్సాహసానికి దిగినా నిలువరించేందుకు బార్డర్ వెంటనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఆర్మీ మోహరించింది.



## భారత సరిహద్దులో పాకిస్థాన్ కాల్పులు

తరువయాయి భాగం

అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై భారత ఆర్మీ ధీటుగా జవాబిచ్చింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ ధ్వంసం చేసింది. ఈ దాడి అనంతరం భారత్, పాక్ నియంత్రణ రేఖ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. భారత్ సరిహద్దు చెక్‌పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాక్ ఆర్మీ కాల్పులు జరుపుతోంది. కశ్మీర్ సహా సరిహద్దు ప్రాంతాల్లో పాక్ రేంజర్లు విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాలను భారత్ ధ్వంసం చేసినప్పటి నుంచి పాక్ ఈ కాల్పులను మొదలుపెట్టింది. ఈ కాల్పుల్లో సుమారు 8 మంది పౌరులు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అలాగే నలుగురు సైనికులు కూడా గాయపడినట్లు తెలిపారు. పాక్ కాల్పుల నేపథ్యంలో కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అంతకు ముందు.. పాకిస్థాన్ ఉగ్రశిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ జరిపిన దాడులపై అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. భారత్, ప్రజలపై దాడి చేస్తే మోదీ ప్రభుత్వం తగిన విధంగా బుద్ధి చెబుతుందని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత బలగాలు ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టినట్లు తెలిపారు. ఆర్మీ బలగాలను చూసి గర్వపడుతున్నాను అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు.



## పక్కా ప్లానింగ్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం

- అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలు ధ్వంసం చేశాం
- జమ్ముకశ్మీర్ అభివృద్ధి అడ్డుకోవాలనే పహల్గాం దాడి'
- విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి,
- వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్
- తొలిసారి మహిళా అధికారులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో :

విదేశాంగశాఖ, రక్షణశాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించింది. ఉగ్ర ఘటనలపై మీడియా సమావేశంలో వీడియో ప్రదర్శించింది. ఈ మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు. పక్కా ప్లానింగ్తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం అని వెల్లడించారు. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటం భారత్ హక్కుగా పేర్కొన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. "పహల్గాం ఘటనలో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఉగ్ర మూకలకు పాకిస్థాన్ అండగా నిలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనక టీఆర్ఎఫ్ ఉంది. టీఆర్ఎఫ్‌కు పాకిస్థాన్ అండదండలున్నాయి. లష్కరే తొయిబా, జైషే మహ్మద్‌పై ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం దృష్ట్యా టీఆర్ఎఫ్ పేరుతో కార్యకలాపాలు. టీఆర్ఎఫ్ వెనక ఉన్నది లష్కరే తొయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలే. జమ్ముకశ్మీర్‌ను అతలాకుతలం చేయడమే లక్ష్యంగా పహల్గాం దాడి. కొంతకాలంగా కశ్మీర్‌లో పర్యాటకం వృద్ధి చెందుతోంది. జమ్ముకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకునేందుకే పహల్గాం దాడి. పహల్గాంలో అతి క్రూరంగా ఉగ్రదాడి జరిగింది. కుటుంబసభ్యుల కళ్ల ముందే కిరాతకంగా చంపారు. టీఆర్ఎఫ్ గురించి ఇప్పటికే ఐరాసకు ఫిర్యాదు చేశాం. ప్రత్యక్ష సాక్షుల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాక్ చరిత్ర ప్రపంచానికి తెలిసిందే. ఉగ్రవాదంపై పోరులో భాగంగా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టాం" అని విక్రమ్ మిస్రీ వెల్లడించారు. '21 స్థావరాలను గుర్తించాం 9 ప్లేస్లను టార్గెట్ చేశాం' అనంతరం, 'ఆపరేషన్ సిందూర్' జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. "జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడి మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. గత 30ఏళ్లుగా పాకిస్థాన్ టెర్రరిస్టులను సౌకర్యాలు కల్పిస్తోంది. ఆ దేశంతో పాటు పీఓకేలోనూ టెర్రరిస్ట్ క్యాంపు ఉన్నాయి. ఇంటెలిజెన్స్ సమాచారం సాయంతో మొత్తం 21 స్థావరాలను గుర్తించాం. అందులో 9 ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మేము కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశాం. పాకిస్థాన్ పౌరులకు హాని చేయకుండా రీతిలో వీటిని నిర్వహించాం. ఆర్మీ శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మే6, 7 అర్ధరాత్రి 1.05 1.30 గంటల మధ్య ఆపరేషన్ సిందూర్ జరిగింది. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో లాహోర్‌కు 40కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలో గల లష్కరే తోయిబా కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ట్రైనింగ్ తీసుకున్నారు" అని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు.

**చరిత్రలో తొలిసారి మహిళా అధికారులు**

అధికారులు ఈ ఆపరేషన్ సిందూర దాడుల తీరును వివరిస్తుండగా, దాడులు వీడియో ప్రజెంటేషన్ను మీడియాకు ప్రదర్శించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఇంకా ప్రత్యేకంగా చరిత్రలో తొలిసారి మహిళా మిలిటరీ అధికారులతో ఆపరేషన్ వివరాలని వెల్లడించడం విశేషం.

## కర్రెగుట్టలో భారీ ఎన్కౌంటర్

తరువాయి భాగం

వివరాలు వెల్లడించారు. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. 'మిషన్ సంకల్ప్' పేరిట ఛత్తీస్‌గఢ్‌తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలాగాలు కొన్ని రోజులుగా కర్రెగుట్టను జల్లెడపడుతున్నాయి. ఈ గుట్టల్లో అగ్రనేతలు సహా 1000 మందికి పైగా మావోయిస్టులు ఉన్నట్లు బలగాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దాదాపు 24వేల మంది బలగాలు కర్రెగుట్టవైపు దూసుకెళ్తున్నాయి. కొన్నిరోజులుగా కర్రెగుట్టలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దీంతో మావోయిస్టులు ఇక్కడి నుంచి వెళ్లిపోయి ఉంటారన్న ప్రచారం జరిగింది. ఇదే సమయంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు బలగాలకు తారసపడటం, భీకరంగా ఎదురు కాల్పులు జరగడం గమనార్హం. ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. గుట్టల లోపలికి వెళ్తున్న కొద్దీ మావోల స్థావరాలు ఇంకా ఎక్కువగా ఉంటాయని బలగాలు అనుమానిస్తున్నాయి. ఇదిలా ఉండగా, మంగళవారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందగా ఆమె నుంచి 303 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో లభించిన ఆనవాళ్ల ఆధారంగా ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది మావోలు పాల్గొన్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. దీంతో ఘటనలో మరికొందరు మావోయిస్టులు మరణించడం లేదా గాయపడి ఉండవచ్చని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను లేకుండా చేసే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. ఎట్టిన పరిస్థితుల్లోనూ వచ్చే ఏడాది మార్చి నాటికి లక్ష్యాన్ని చేరుకోవడంపై హోంమంంత్రి అమిత్ షా స్పెషల్ ఫోకస్ పెట్టారు.కర్రెగుట్టలో కూంబింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం నాలుగు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిలో ఏప్రిల్ 24న మూడు మృతదేహాలు, మే 5న ఒకటి లభించాయని అధికారులు తెలిపారు.

## హనుమంతుడే ఆదర్శం

- మోదీ మార్గదర్శకత్వంలో భారత సాయుధ దళాలు అందరినీ గర్వపడేలా చేశాయి
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో భారత సాయుధ దళాలు అందరినీ గర్వపడేలా చేశాయని రక్షణ మంత్రి అన్నారు. నిన్న రాత్రి భారత సాయుధ దళాలు తమ శౌర్యం, ధైర్యాన్ని ప్రదర్శించి కొత్త చరిత్రను సృష్టించాయన్నారు. భారత సాయుధ దళాలు కచ్చితత్వం, అప్రమత్తతతో వ్యవహరించాయని నిర్దేశించిన లక్ష్యాలను సరైన సమయంలో కచ్చితత్వంతో నాశనం చేశాయన్నారు.

హనుమంతుడే ఆదర్శం! అంతేకాకుండా, సైన్యం మానవత్వంతో వ్యవహరించిందని, పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకోవడంలో భారత సాయుధ దళాలు జాగ్రత్త ఉన్నాయన్నారు. యావత్ దేశం తరపున సైనికులు, అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలకు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అశోక వనానికి వెళ్ళేటప్పుడు హనుమంతుడు అనుసరించిన సూత్రాన్ని ఈ దాడిలో తాము అనుసరించినట్లు రాజ్నాథ్ చెప్పారు. తమ అమాయక ప్రజలను చంపిన వారిని మాత్రమే తాము లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణ మంత్రి అన్నారు. తన గడ్డపై జరిగిన దాడికి ప్రతిస్పందించే హక్కును భారత్కు ఉందనిఆపరేషన్ సిందూర్'పై రాజ్నాథ్ రియాక్షన్ హనుమంతుడి ఆదర్శంతోనే : 'ఆపరేషన్ సిందూర్'లో లంకా దహనం చేసిన హనుమంతుడే తమకు ఆదర్శమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినందుకు భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (BRO) మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజ్నాథ్ చెప్పారు. ఈసారి కూడా, మునుపటిలాగే తగిన సమాధానం భారత్ ఇచ్చినట్లు వివరించారు.

## ఉగ్రవాదుల ఏరివేత ఇంతటితో ఆపొద్దు

- భారత సైనికులకు ఆమె కృతజ్ఞతలు
- మృతుడు, నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్
- భార్య హిమాన్షి నర్వాల్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా బుధవారం తెల్లవారుజామున పై పహల్గాం ఉగ్రదాడి మృతుడు, నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి నర్వాల్ స్పందించారు. ఉగ్రవాదుల ఏరివేత చర్యను ఇంతటితో ఆపొద్దని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదులను తుదముట్టించడంలో ఆరంభం మాత్రమే కావాలని వ్యాఖ్యానించారు. 'నా భర్త రక్షణ బలగాల్లో పనిచేసేవాడు, శాంతిని కాపాడాలని, అమాయకుల జీవితాలకు రక్షణ కల్పించాలని భావించేవాడు. దేశంలో విధ్వంసం, ఉగ్రవాదం అంతం కావాలని కోరుకునే వాడు. ఇవాళ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన భారత సైనికులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అయితే నా



అభ్యర్థన ఏమంటే ఉగ్రవాదులపై పోరాటాన్ని ఇంతటితో ఆపొద్దు. ఆపరేషన్ సిందూర్ దేశంలో ఉగ్రవాదాన్ని తదముట్టించడానికి ఆరంభం మాత్రమే కావాలి.' అని హిమాన్షి వ్యాఖ్యానించారు.ఉగ్రదాడికి కొద్ది రోజుల ముందే ఏప్రిల్ 16న వినయ్ నర్వాల్, హిమాన్షి నర్వాల్‌ల వివాహం జరిగింది. ఏప్రిల్ 19న రిసెప్షన్ నిర్వహించారు. ఏప్రిల్ 21న హనీమూన్ కోసం పహల్గాంకు వెళ్లారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో వినయ్ నర్వాల్ మృతిచెందాడు. తన భర్తను పేరు అడిగి మరీ కాల్చిచంపారని హిమాన్షి నర్వాల్ చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడిలో వినయ్ నర్వాల్‌తోపాటు మరో 25 మంది మరణించారు. వారిలో ఒక నేపాలీ ఉన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
08.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇది గర్వించే సమయం:- ఆపరేషన్ సిందూర్‌పై మోదీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో;పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్‌లోని ఉగ్రస్థావరాలు టార్గెట్‌గా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన క్యాబినెట్ సహచరులతో సమావేశమయ్యారు. ''ఇది మనమంతా గర్వించదగిన సమయం'' అని అభివర్ణించారు. సాయుధ బలగాలు కచ్చితమైన లక్ష్యాలపై దాడులు జరిపారంటూ ప్రశంసించారు. పాకిస్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి పంజాబ్ ప్రావిన్స్‌లో 4 చోట్ల, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 చోట్లు సాయుధ బలగాలు దాడులు జరిపిన తీరును ఆయన వివరించారు. భారత బలగాలు కచ్చితమైన లక్ష్యాలు ఛేదించడం మనమంతా గర్వించదగని విషయం అని మోదీ చెప్పగానే క్యాబినెట్ సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేసారు. ఆపరేషన్ వ్యూహాత్మకంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరక్కుండా కచ్చితంగా అమలు చేశారని, ప్రతీకారదాడులు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. ముందస్తుగానే సమగ్రమైన7 సన్నాహకాలు చేసుకుని తూచ తప్పకుండా మిషన్ నిర్వహించిందన్నారు. ఆర్మీ ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించిందని మోదీ ప్రశంసించారు. యావద్దేశం మనవైపు చూస్తోందని, ఆర్మీ మనకు గర్వకారణంగా నిలిచిందని అన్నారు.



# పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాం

తరువాయి భాగం

కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. ఆపరేషన్‌కు సిందూర్ అని పేరు పెట్టడంలో నిగూఢ అర్థం దాగి ఉన్నది. పెహల్గామ్ ఉగ్రదాడిలో భర్తలు కోల్పోయిన మహిళలు తమ సిందూరాన్ని కోల్పోయారు. ఆ మహిళలను గౌరవిస్తున్న రీతిలో సిందూర్ అనే పేరు పెట్టారు. విశ్వసనీయమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశామని, ఆ ఉగ్రవాదులు సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడ్డారని, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేయలేదని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. మొత్తం 9 ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. ప్రతిదాడి అంశంలో భారత్ నిగ్రహాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్ కవ్వింపు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు సమాయత్తం అయి ఉన్నామని తెలిపారు. వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. కల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు.

# భారత ఆర్మీకి పూర్తి మద్దతు

**- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే**
**- ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో భారత భద్రతా దళాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత దళాలను చూసి గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. 'ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించేందుకు మా పార్టీ అత్యవసరంగా సమావేశమైంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో మన సాయుధ దళాలు తీసుకున్న సాహసోపేత నిర్ణయం పట్ల గర్విస్తున్నాం. సైనికుల దృఢ సంకల్పం, దేశ భక్తికి మేం సెల్యూట్ చేస్తున్నాం' అని సమావేశం అనంతరం ఖర్గే అన్నారు. ఈ దాడిపై రాహుల్ గాంధీ కూడా స్పందించారు. ఆర్మీ బలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్పై ఈ సమావేశంలో చర్చించాము. మన సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి మద్దతు ఉంటుంది' అని రాహుల్ అన్నారు

# హిందూ మతం మారితే... కులం మారుతుందా...?



**రాచకొండ ప్రవీణ్ కుమార్ ,న్యాయవాది, వరంగల్ ,9491369109**

"కుల వ్యవస్థ హిందూ సామాజిక నిర్మాణం యొక్క లక్షణం'' అని 19291933 మధ్య సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా గా పని చేసిన జె. హెచ్.హట్టన్ చెప్పటం జరిగింది. నేటికి ఈ నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ మనిషిని ఏదో ఒక సందర్భంలో ఏదో రకంగా మనిషిని నిత్యం గాయ పరుస్తూనే ఉంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, "ఏ రామ్ రెడ్డి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కేసులో 2025 " హిందూ మతం నుండి వైదొలగి క్రిస్టియన్ మత ఆచారాలను పాటిస్తున్న వారికి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ నిరోధక చట్టం1989 వర్తించందని తీర్పును ఇచ్చింది. సంబంధిత ఫిర్యాదురుడు చర్చి పాస్టర్ గా మత ఆచారాలను ఆచరిస్తున్నందువల్ల, కేసు పెట్టే నాటికి తను క్రిస్టియన్ మతస్థుడు గా గుర్తింపు పొందటం వలన ఈ చట్టం వారికి వర్తించదని చెప్పింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం, తేది 1181950 న వెలువడిన గెజిట్ "ది కాన్స్టిట్యూషన్ (షెడ్యూల్ క్యాస్ట్స్) ఆర్డర్1950" ప్రకారం హిందూ ఆచారాలను కాకుండా ఇతర ఆచారాలను పాటించే వారు షెడ్యూల్ క్యాస్ట్ మెంబర్ గా పరిగణించబడరని గెజిట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసింది. ఆర్టికల్ 366 (24) ప్రకారం, ఆర్టికల్ 341 ఆధారంగా గుర్తించబడిన కులాలు,జాతులు లేదా తెగల వర్గాల వారిని షెడ్యూల్ క్యాస్ట్ గా పరిగణించింది. అయితే "చిన్ని అప్పారావు అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఏపీ2015" కేసులో కూడా కేసు పెట్టే సమయానికి ఫిర్యాదుదారుడు షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టేటస్ లేకపోవటం వలన షెడ్యూల్ క్యాస్ట్ మెంబర్ గా పరిగణించలేమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు తీర్పును వెలువరించింది.

**ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు:**

సి. సెల్వమణి వర్సెస్ ది స్పెషల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ మరియు ఇతరులు2024 కేసులో, భారతదేశం లౌకిక దేశమని, ఆర్టికల్ 25 ప్రాముఖ్యతను తెలియజేస్తూ, కేవలం రిజర్వేషన్ ఉద్యోగం దృష్ట్యా హిందూకుల ఆధారితంగా రాజ్యాంగ ఫలాలను పొందుతూ క్రిస్టియన్ మతాన్ని స్వీకరించి ఆచారాలను పాటించడం రాజ్యాంగ రిజర్వేషన్ స్ఫూర్తికి విరుద్ధమని తెలియజేసింది.

"ఎస్ రాజగోపాల్ వర్సెస్ సీఎం అరుమగం" తీర్పులో కూడా ఫిర్యాదుదారుడు క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన పిమ్మట క్రైస్తవ ఆచారాలను పాటిస్తున్నందువల్ల, ఆది ద్రవిడ హిందువుగా తన ఉనికిని కోల్పోయాడని తీర్పిస్తూ, క్రిస్టియానిటీ ప్రకారం అందరూ సమానంగా పరిగణించబడటమే గాక అందులో కుల వర్గీకరణ లేనందున, హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోకి మారడం వలన కులం యొక్క ఉనికిని కోల్పోవటం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవేళ మతం మారిన వ్యక్తి తిరిగి హిందూ మతంలోకి చేరి తగు ఆచారాలను పాటించిన యెడల ఆది హిందూ ద్రవిడ క్యాస్ట్ గా పరిగణించబడతారని ఈ కేసులోని సారాంశం.

"జి మైఖేల్ వర్సెస్ ఎస్ వెంకటేశ్వరన్ 1951" కేసులో కూడా హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కుల ఉనికిని కోల్పోతారని తెలియజేస్తూ, సంబంధిత వ్యక్తి ఇస్లాం మతంలోకి మారిన, తన కుల పునాదిని కోల్పోయి ఇస్లాం మతస్థుడిగా గుర్తింపు పొందుతాడని తెలియజేసింది. కాబట్టి రిజర్వేషన్ల ఫలాల దృష్ట్యా ఇతర మతాల సాంప్రదాయాన్ని స్వీకరించి, సంబంధిత కుల సర్టిఫికెట్ను పొంది రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను అక్రమంగా పొందడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని తెలియజేసింది. ఈ క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పులో సంబంధిత వ్యక్తిని ఎస్సీ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా పరిగణించ వీలులేదని తను క్రైస్తవ మతానికి చెందిన వాడిగా గుర్తింపు పొందాడు కాబట్టి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ నిరోధక చట్టం1989 క్రింద నమోదైన కేసును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను విశ్లేషిస్తూ ఇలాంటి కేసుల్లో పోలీస్ దర్యాప్తు అధికారులు జాగ్రత్త వహించాలని గుర్తు చేసింది. కాబట్టి హిందూ మతం నుండి ఇతర మతాన్ని స్వీకరిస్తే కుల ఉనికిని కోల్పోయే అవకాశం ఉంది.

# పట్నం నుండి పల్లెకు పాకింది



**నూకల మధు యాదవ్**
**ఉస్మానియా యూనివర్సిటీ**

తెలంగాణ రాష్ట్రం మద్యం విక్రయాల్లో దక్షిణ భారతంలోనె ముందంజలో ఉందటే రాష్ట్రంలో దాని తీవ్రత ఎంతో అర్ధంచేసుకోవచ్చు.జాతియ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం మద్యపాన వ్యసనంలో 43%తో తెలంగాణ దేశంలోనె మూడో స్థానంలో ఉన్నది.మద్యంతో పాటు రాష్ట్రంలో విస్తృతంగా లభ్యమవుతున్న గంజాయి,డ్రగ్స్ ఇటు సామాన్యుల్లోను అటు సామాజిక ఆలోచనాపరుల్లోను గుబులు పుట్టిస్తుంది. గంజాయి,డ్రగ్స్ తీసుకుంటున్న వారిలో దాదాపు 80 శాతానికి 15 నుండి 29 వయసు మధ్యవారు ఉండడం రాష్ట్ర భవిష్యత్‌కి భయాందోళనం.ఇటీవల నిర్వహించిన కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంక్ అండ్ డ్రైవ్ సర్వే ప్రకారం 35%మంది 18 నుండి 25 సంవత్సరాల యువకులే .ఇంతకుముందు పట్నానికి పరిమితమై ఉన్న మత్తు పదార్ధాలు నేడు బేషరతుగా పల్లెల్లో, పల్లె యువతలో చెక్కర్లు కొడుతున్నాయి.ఈ తెలంగాణ గడ్డకు ఇటువంటి సామాజిక చీడలను ఎదురుకున్న చరిత్ర కోకొల్లలుగా ఉన్నప్పటికీ.....మద్యంమత్తు పీడనలకు నేడు బలైపోతుంది.తెలంగానలో అనేక సంస్కర్ణలకు పూనుకున్న ఆంధ్ర మహాసభ పూర్తి మద్య నిషేధాన్ని తీర్మానించింది.ఈ సంస్కర్ణల స్ఫూర్తిగ రైతాంగ సాయుధ పోరు మొదలుకొని తెలంగాణ గడ్డపై జరిగిన అన్ని ఉద్యమాలలో మద్యపాన నిషేధం ఒక నినాదమైంది.1992లో జరిగిన బారి ఉద్యమ కారణంతో తరువాతి ముఖ్యమంత్రిగా వచ్చిన ఎన్.టీ.ఆర్ 1994లో మద్య నిషేధాన్ని విధించాడు.ఏదేమైనప్పటికి ప్రభుత్వాల ఆదాయానికి మద్యమే ప్రధాన వనరుగ విస్తృతంగా ప్రోత్సహిస్తున్నాయి.రోజురోజుకు వందల కిలోల గంజాయి పట్టుబడుతున్న ప్రభుత్వాలు వాటి మూలాలపై శ్రద్ధ పెట్టడం లేదు.ఒకే వారంలో పట్నం చుట్టే.... శామీర్‌పేటలో 300 కిలోలు,పంతంగి టోల్‌గేట్ వద్ద 102 కిలోలు,కూకట్పల్లిలో 115 కిలోలు,కొద్ది రోజుల కిందటే అశ్వారావుపేటలో 463 కిలోలు పట్టుబడితే...సరైన పర్యవేక్షణ లేని పల్లెల పరిస్థితి అగమ్యగోచరమే.గ్రామాలలో కరోనా తరువాత యువత పరిస్థితి చిన్నాభిన్నం అయింది.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలలో,పాఠశాలలో, హాస్టళ్లలో గంజాయి డ్రగ్స్ పట్టుబడుతున్న ఉదంతాలు లేకపోలేదు.ముఖ్యంగా టీనేజ్ యువత మద్యానికో..మత్తు పదార్థాలకో బానిసలై బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారు.మత్తు పదార్థాలు తీసుకోని విచక్షణ కోల్పోయి అనేక నేరాలకు పాల్పడుతున్న సందర్భాలు మనం రోజూ చూస్తున్నాం. వీటి వలన సమాజంలో విలువలే కాదు కుటుంబాలు,వ్యవస్థలు ధ్వసం అవుతున్నాయి.కుటుంభ కల్లోలాకు,మహిళలపై జరిగే ఘోరాలకు,వక్తిత్వ పతనానికి మద్యం ఇతర మత్తు పదార్థాలే ప్రత్యక్ష కారణాలు. ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోకి,పట్టణాల నుండి పల్లెలకు గంజాయి రవాణపై సరైన పర్యవేక్షణ లేకకపోవడం...విరివిగా లభించడం...పట్టుబడిన కఠిన శిక్షలు ఉండకపోవడం వాటికి ఊతమిచ్చే చర్యలుగా ఉంటున్నాయి.నిత్యం పట్టుబడుతున్నా.... మూలాలను కదిలించకుండ చిట్టచివర చిగురులను తుంచడం ప్రభుత్వానికి ప్రజలూ తాత్కాలిక సంతృప్తి, ఉపశమనంగానే మిగిలిపోతుంది.

గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రన్న పూర్తిగ మద్యం మత్తులో ముంచుతుందని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానె రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను మూసివేస్తమని హామి ఇచ్చింది.నేడు ఇచ్చిన హామీలను పూర్తిగ విస్మరించి బహిరంగంగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రాష్ట్రంలో కొత్త బార్‌లకు పర్మిషన్ ఇచ్చుడే కాక... కొత్త మద్యం బ్రాండ్‌లను కూడ అనుమతించింది.ఇటీవల మద్యంపై ధరలు పెంచి అధిక ఆదాయాన్ని రాబట్టడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది.ఒకవైపు ప్రజా సంక్షేమం అంటూ అనేక పథకాలను రూపొందిస్తు...వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తూ మరో వైపు మద్యం మత్తెక్కిచి ప్రజలను దోసుకుంటుంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక వేదికలపై గంజాయిపై గర్జించినా....గ్రౌండ్ రియాలిటీ పూర్తిగా భిన్నంగా ఉంటుంది.మొదట్లో మాదకద్రవ్యాలు కట్టడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించినప్పటికి ...రానురాను మాదకద్రవ్యాలు వాటిని సరఫరా చేసే ముఠాలు ఊటశెలిమెల్లాగ పుట్టుకొస్తున్నాయి.మెల్లగా పట్నం నుండి పల్లెకు పాకిన గంజాయి డ్రగ్స్ లేలేత యువతను చిదిమేస్తున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలోకి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండ కట్టడి చెయ్యాలి.ముఖ్యంగా గ్రామాలలో యువతకు,తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలి.గంజాయి మత్తులో మునిగి చిద్రమవుతున్న చిరు ప్రాయాలను కాపాడాలి...మద్యం సీసాల్లో కూరుకుపోతున్న కుటుంబాలను ఒడ్డుకు చేర్చాలి. తెలంగాణ ఆడబిడ్డలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని రేవంతన్న నిలబెట్టుకోవాలి.

# అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడండి..

తరువాయి భాగం

డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర అత్యవసర విభాగాలతో తాజా పరిణామాలను ముఖ్యమంత్రి సమీక్షించారు.. ఇలాంటి సందర్భాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఇలాంటి సమయాల్లో రాజకీయాలకు, పార్టీలకు సంబంధించిన వివాదాలకు తావులేదని చెప్పారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయా విభాగాలకు స్పష్టంగా పలు ఆదేశాలిచ్చారు. మంత్రులు, అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని సూచించారు. ఉద్యోగులంతా అందుబాటులో ఉండాలని.. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలన్నారు. వైద్యం, పౌర సరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవల విభాగాలన్నీ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచారం కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.పరిస్థితిని ఆసరా చేసుకుని సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, సైబర్ సెక్యూరిటీ విభాగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా తప్పుడు సమాచారం వ్యాప్తి జరగకుండా ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన కఠినంగా వ్యవహరించాలన్నారు. ఫేక్ న్యూస్‌ను, పుకార్లు వ్యాప్తిని అరికట్టడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు.

రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో 24 గంటలు అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగవద్దని అన్నారు. అలాగే హైదరాబాద్‌లోని రక్షణ రంగ సంస్థల వద్ద పటిష్ట భద్రత కల్పించాలని ఆదేశించారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన వారికి తగిన రక్షణ కల్పించాలన్నారు. కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర నిఘా బృందాలు సమన్వయం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భంగా పీస్ కమిటీలతో సమావేశం కావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పాత నేరస్తులు, ఇతర నేర చరిత్ర కలిగిన వారిపట్ల పోలీసులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్మీ, పోలీసు, ఇతర అత్యవసర విభాగాలకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
08.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

- పర్మిషన్ జీ ప్లస్ టూ నిర్మాణం ఐదు అంతస్తులు
- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి
- పర్మిషన్లు లేకుండా భవనాలు నిర్మిస్తే కూల్చేస్తాం
- ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ



ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

అక్రమ నిర్మాణాలపై ఆదిభట్ల మున్సిపాలిటీ అధికారులు ఉక్కుపాదం మోపారు. అనుమతులకు మించి నిర్మాణాలను చేపట్టిన భవనాలను బుధవారం ఆదిభట్ల మున్సిపాలిటీ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ మట్లాడుతూ.. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో జీ ప్లస్ టూ పర్మిషన్ తీసుకుని ఎంతో మంది అక్రమంగా నాలుగు నుండి ఆరు అంతస్తుల భవనాలను నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్న వారు వెంటనే పనులు నిలిపివేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి, ఆదిభట్ల, కొంగరకలాన్, ఎంపీ పటేల్ గూడతో పాటు మరికొన్ని గ్రామాలలో అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్న దాదాపు 80 భవనాలను గుర్తించామని తెలిపారు. ప్రతి రోజు కార్యాచరణతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూలుస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకున్నంత వరకే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే నిర్మించిన భావనలకు వంద శాతం టాక్స్ వసూలు చేస్తామని చెప్పారు. పర్మిషన్ ఉన్నంత వరకు భావనాల్ని నిర్మించుకోవాలని అన్నారు.

## భూ భారతి దేశానికే రోల్ మోడల్ అవుతుంది



బాల్కొండ,విశాలభారతి:

మెండోరా మండలం వెల్గటూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ అనిల్ ఈరవత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,వైస్ చైర్మన్ నర్సారెడ్డి,మెండోరా మండల రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- భూ సమస్యలను అధికారులు వెను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సైదాపూర్ ,విశాలభారతి:

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్, రాయికల్ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు,సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపలాన్నారు.

# ఉద్యమ నేత కె. బాలకృష్ణ ముదిరాజ్‌కి డాక్టరేట్

విశాలభారతి, ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగంలో డాక్టరేట్ పట్టా కోర్వి బాలకృష్ణ ముదిరాజ్ రంగా రెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన కోర్వి నరసింహ , స్వరూప కుమారుడైన కోర్వి బాలకృష్ణ ముదిరాజ్ కి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించింది. "ఎన్హాన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ: ఏ స్టడీ" అను అంశంపై డా. కొండా నాగేశ్వరరావు ఇంగ్లిష్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ యొక్క పీహెచ్డీ గ్రంథం ను తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరులకు మరియు Unsung హీరోస్ అఫ్ ప్రత్యేక తెలంగాణ మూవ్మెంట్ కి అంకితం చేసినట్లు బాలకృష్ణ చెప్పారు.నాకు మార్గదర్శకత్వం చూపించిన కొండా నాగేశ్వరరావు కి, ప్రొ. విజయ, ప్రొ. పరిమళ కులకర్ణి,జె. మాధవి, మెలిస్సా హెలెన్,C మురళీకృష్ణ, వై ఎల్. శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. డాక్టరేట్ పొందిన కోర్వి బాలకృష్ణ ముదిరాజ్ ని కళాశాల అధ్యాపకులు, తల్లి తండ్రులు, గ్రామస్థులు, మిత్రులు అభినందించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఓయూ వేదికగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు.



# రాశి సీడ్స్ పత్తి పంటపై సమృద్ధి సదస్సు

- డివిజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి

చండూరు విశాలభారతి:

రాశి సీడ్స్ వారు ప్రత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు నల్గొండ జిల్లా చండూర్ మండలంలోని బంగారిగడ్డ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో రాశి కంపెనీ డివిజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ ఎం రోహిత్ మాట్లాడుతూ ప్రత్తి పంటలను ఆశించే చీడపీడలు మరియు తెగుళ్ల పై అవగాహన కల్పించారు . అలాగే కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ ను రైతుల సమక్షం లో ఆవిష్కరించారు.అలాగే గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతులు శంకర్, యాదయ్య, వెంకటయ్య, నర్సింహారావు, మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి గులాబీ రంగు పురుగు ఉధృతి పెరగకుండా ఎకరానికి 15 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని మరియు గుడ్డి ప్రతి లేని పంట పొందామని చెప్పారు . ఈ స్విఫ్ట్ రకం రసం పీల్చే పురుగులను తట్టుకుని ,ప్రత్తి ఏరడానికి సులువుగా ఉందని మరియు పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు . ఈ కార్యక్రమం లో సుమారు 400 మంది రైతులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు, రాజు ,నవీన్ ,భూపాల్ ,శ్యాంసుందర్ ,రమేష్ లు మరియు డిస్ట్రిబ్యూటర్ రామలింగేశ్వర ట్రేడర్స్ బిక్షం డీలర్స్ తదితరులు పాల్గొన్నారు







# 31 మంది ఏఎస్ఐ లకు బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ మూడు సంవత్సరాల సర్వీస్ ను పూర్తి చేసుకున్న 31 మంది ఏ ఎస్ ఐ లకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ మాట్లాడుతూ కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చామని, అనుభవాన్ని ఉపయోగించి పోలీస్ సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుల్ స్థాయి నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రమోషన్లు పొందారని, మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి కి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలన్నారు. అదనపు ఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మీరు కోరుకున్న పోలీస్ స్టేషన్ కు పోస్టింగ్ ఇచ్చారని, అధికారుల అంచనాలకు అనుగుణంగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషన రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# దైవభక్తి...దేశ భక్తి

- వాసవీ మాత జయంతి ర్యాలీలో సైనికులకు సంఘీ భావం

పిర్జాదీగూడ, విశాలభారతి:

వారిలో దైవభక్తితో పాటు దేశభక్తి కనిపించింది. వాసవీమాతాకీ జై నినాదంతో పాటు భారత్ మాతాకీ జై అనే నినాదం ప్రతిధ్వనించింది. వీర సైనికా వందనం ..నీ వెనకే మేమందరం అని నినదిస్తూ వారు భారత సైనికులకు సంఘీ భావం ప్రకటించారు. పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాసవీమాత జయంతి సందర్భంగా పీర్జాదీగూడ ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల నేపథ్యంలో వారు తమ దేశభక్తిని చాటడం , సైనికులకు మద్దతు పలకధమడం పలువురిని ఆకట్టుకుంది. ఆలోచింపజేసింది. శోభాయాత్రకు ముందు సాయిప్రియ కాలనీలోని సంఘ కార్యాలయంలో కన్యకాపరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు , కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీల ఉచిత దంత పరీక్షా శిబిరం నిర్వహించారు. వారిని సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్షలలో 993 మార్కులతో రాష్ట్ర ర్యాంకు సాధించిన పుట్టా భువనేశ్వరిని సంఘం ప్రతినిధులు సత్కరించి అభినందనలు తెలిపారు. దేశ పౌరులందరూ సైన్యానికి అండగా ఉన్నారనే సందేశాన్ని చాటేందుకే ర్యాలీ ద్వారా ప్రయత్నించామని సంఘ ప్రతినిధులు తెలిపారు.



# బాల్కొండ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

బాల్కొండ,విశాలభారతి:

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బాల్మూర్ వేంకట్, కార్పొరేషన్ చైర్మన్లు అనిల్ ఈరవత్రి,మానాలా మోహన్ రెడ్డి,కొట్నాక్ తిరుపతి,అన్వేష్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి,వేణుగోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్లు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డారు. ఆర్థికంగా నష్టపోయిన భరించారు. అధికారంలో లేకున్నా పదేళ్లు పార్టీని పట్టుకొని నిలబడ్డారు.గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారు.ఎన్నో కేసులు పెట్టిన వెనక్కి తగ్గలేదు ఇలా కాంగ్రెస్ పార్టీ కొరకు నిరంతరం కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కష్టపడి పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడి నిలబడిన కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమే సామాజిక న్యాయం. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాలని పదే పదే డిమాండ్ చేస్తూ వచ్చారు.బ్రిటీష్ హయాంలో 1931లో కులగణన జరిగింది.తిరిగి కులగణన చేయలేదు.రాహుల్ గాంధీ డిమాండ్ తో ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం కులగణనకు ఒప్పుకుందని తెలిపారు.రాహుల్ గాంధీ మాట మేరకు ఇక్కడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన చేసింది. బీసీలకు 27% నుంచి 42% రిజర్వేషన్లు పెంచే బిల్లును ఆమోదించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుతం,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని,ప్రతి కార్యకర్త ఎన్నికల కోసం సిద్ధమై కాంగ్రెస్ పార్టీ గుర్తుపై పోటీ చేసే ప్రతి ఒక్కరిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.



# శత్రుపూరిత పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

- బాలానగర్ డిసిపి సురేష్ పిలుపు

కూకట్ పల్లి, విశాలభారతి:

శత్రుపూరిత పరిస్థితులను, శత్రువుల దాడుల ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఇండ్లపై జరిగే దాడుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనసందోహం ఎక్కువగా ఉన్నటువంటి హోటళ్లు, సినిమహాళ్లు, ఫంక్షల్ హాల్లో కుందురంగా ఉండాలని కోరారు. అధికారిక వర్గాల నుండి వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని మూలాలపై ఆధారపడవద్దని సూచించారు. విధులను నిర్వహిస్తున్న పోలీసులు, మిలిటరీ అధికారులు, వాయు సేన అధికారుల ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టవద్దని కోరారు. స్థానిక కాలనీలు, బస్తీల్లో ఎక్కడైనా అలజడులు, సంఘటనలు జారితే ముందుగా ప్రజలను ఇళ్ల నుండి దూరంగా తరలించాలని, కంగారు పడకుండా సమాచారాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారులు, బాలానగర్ ఎసిపి హనుమంత రావు, బాలానగర్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ట్రాఫిక్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేటలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**సూర్యాపేట,విశాలభారతి:**

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద సుమారు 500 మంది పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవే లక్ష్యంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వాసవి మాత జన్మదిన పురస్కరించుకొని దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ఆర్ సి తోనుకునూరి సంతోష్, జెడిసి బుద్ధ శ్రీనివాస్,డిస్టిక్ ఇన్చార్జి గో సేవ మిట్టపల్లి రమేష్, ఆర్ సి గుమ్మడవెల్లి శ్యాంసుందర్, యామ సంతోష్, శ్రీరంగం,రాము, గుడుగుంట్ల విద్యా సాగర్,వనితా క్లబ్ సెక్రటరీ పాలవరపు భవాని, వనమా అనురాధ, గుడుగుంట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన జట్లకు బహుమతి ప్రదానం

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండల కేంద్రంలోని స్థానిక హై స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించబడిన రెండు రోజుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన 8 జట్లు పాల్గొన్నాయి. ఉత్సాహంగా జరిగిన ఫైనల్ పోటీలో భీమదేవరపల్లి మొదటి ప్రైజ్, వంగర రెండవ ప్రైజ్ విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఇరు జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా భిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, యువతలో క్రికెట్ పట్ల ఆసక్తిని అభినందించారు.

## రామ్ రెడ్డి మరణం బాధాకరం

- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట,విశాలభారతి:**



రియల్ ఎస్టేట్, నిర్మాణరంగ వ్యాపారి చల్లారామిరెడ్డి మరణం బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం సూర్యాపేట మండలంలోని తాళ్ల ఖమ్మంపాడ్ లో జరిగిన బిల్డర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, చల్ల రాజశేఖర్ రెడ్డి ల తండ్రి చల్లారామిరెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామ్ రెడ్డి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగాడని గుర్తు చేశారు. తన పిల్లల్ని కూడా కష్టపడి చదివించి ఉన్నత స్థాయిలో ఉంచారని చెప్పారు. నిర్మాణ రంగంలో తన కుమారులను సైతం అద్భుతంగా రాణించి ఎంతో మందికి ఉపాధి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ జిల్లా కోశాధికారి పాల సైదులు, మందాడి గోవర్ధన్, సుధీర్, శేఖర్ రెడ్డి, విఠల్ ,వెంకరెడ్డి, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు ఏఎస్పీ నాగేశ్వరరావు కు ఆహ్వానం

**సూర్యాపేట,విశాలభారతి:**



ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేట ఏఎస్పి నాగేశ్వరరావుకు ఆ దేవాలయ అధ్యక్షులు చకిలం కృష్ణారావు బుధవారం ఏఎస్పీ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. చివ్వేంల మండలం ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జయంతి పురస్కరించుకొని ఈ నెల 10న రథోత్సవం,12న పౌర్ణమి సందర్భంగా సుదర్శన యాగం నిర్వహిస్తున్నందున హాజరు కావాలన్నారు. ఈనెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం వద్ద నుండి పురవీధుల గుండా కోలాటాలు భజనలతో రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్, బోనగిరి విజయకుమార్, కలకోట నరసయ్య, అబ్బూరి వినోద్ కుమార్, గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
08.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily


### భూ భారతి దేశానికే రోల్ మోడల్ అవుతుంది

**బాల్కొండ,విశాలభారతి:**



మెండోరా మండలం వెల్గటూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ అనిల్ ఈరవత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,వైస్ చైర్మన్ నర్సారెడ్డి,మెండోరా మండల రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# GENERAL NEWS

## మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు

- ధాన్యం నిల్వల కోసం అదనపు గోడౌన్లు గుర్తించాలి
- కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్
- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం





**బాల్కొండ,విశాలభారతి:**

రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు,తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు, బాల్కొండ మండల కేంద్రంలో, మోపాల్ మండలం వెంచిర్యాలలో పీఏసీఎస్,ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి,ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు,ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు,లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికా కూడదని,నిర్ణీత గడువులోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఈసారి పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ,మిల్లుల వద్ద అన్ లోడింగ్లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,ఐకేపీ డీపీఎం సాయిలు,స్థానిక అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.



## ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదు

- రైతుల కంటే అందాల పోటీలపైనే సీఎం రేవంత్ రెడ్డికి ఆశక్తి ఉంది
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి**

కాంగ్రెస్ ప్రభుత్వం గత 17నెలల నుండి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సిడిపి నిధులు ఇవ్వడం లేదని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం కమ్మర్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎంపీ సంతోష్ కుమార్,ఎంపీ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి లెక్కలేని హామీలు ఇచ్చారని,ఆ ర్రాస్ పాడినట్లు హామీలు చదివి,ఒక్క హామీ సక్రమంగా నెరవేర్చలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఫెయిల్ అయినందుకు రాష్ట్రంలో ఫెయిల్యూర్ సీఎం పోటీలు పెడితే దేశంలో రేవంత్ రెడ్డికి మొదటి స్థానం వస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వడ్ల కొనుగోలుపై రివ్యూ చేయడం లేదని,అందాల పోటీలపై రివ్యూ చేస్తున్నారని ఆరోపించారు.జిల్లాలో 14 లక్షల మెట్రిక్ టన్నుల పంట పడితే 10లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేయాల్సిన అంచనా పెట్టుకుంటే, 9లక్షల మెట్రిక్ టన్నులు కొను గోలు కేంద్రాలకు వచ్చాయి అని అన్నారు.సన్న వడ్లు తీసుకోవడంలో రైస్ మిల్లర్లు నిరాసక్తత చూపించడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, 9లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు సెంటర్ లకు వస్తే 6లక్షల 95వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారని ఎమ్మెల్యే అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇంకా 2లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్నాయి అంటే 20% ధాన్యం జోకకుండా కల్లాల్లోనే ఉందన్నారు.లారీలల్లో 6,94,000 మెట్రిక్ టన్నులు లోడ్ చెసి రైస్ మిల్స్ కి పంపిస్తే 5,56,000 మెట్రిక్ టన్నులు మాత్రమే అన్ లోడ్ చేశారని అన్నారు. ఇంకా 1లక్ష 38 వేల మెట్రిక్ టన్నులు లారీల్లో ఉన్నాయని తెలిపారు.రైస్ మిల్లర్లు దించుకోవడం లేదని ఎమ్మెల్యే అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 20 వేల మెట్రిక్ టన్నులు తరుగు కింద తీసేసారని,ఒక క్వింటాలుకు 5 కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు.లారీలల్లో ధాన్యం అన్ లోడ్ చేయాలి,కల్లాల్లో ఉన్న ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి,వడ్లకు దేశ వ్యాప్త డిమాండ్ ఉంది కాబట్టి అధికార యంత్రాంగం వెంటనే కొనుగోలు చేసి, తరుగు అరికట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.సీజన్ మొదలై 40 రోజులైన ఇప్పటికి ఒక్క రైతుకు కూడా బోనస్ ఇవ్వలేదని,వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల కంటే అందాల పోటీలపైనే సీఎం రేవంత్ రెడ్డికి ఆశక్తి ఉందని ఎద్దేవా చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి అంటే నన్ను కోసుకొని తినుమంటున్న రేవంత్ సీఎంగా అనర్హుడు అని,పరిపాలన చేతకాకపోతే దిగిపో మీ పార్టీలో శ్రీధర్ బాబు,ఉత్తమ్,బట్టి లాంటి నీకన్న అర్హులు ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు.అధిష్టానం వెంటనే రేవంత్ ను సీఎం పదవీ నుండి దించాలని లేకుంటే మరో 20 ఏండ్లు కాంగ్రెస్ ఖతం కావడం ఖాయం అని రాహుల్ గాంధీకి సూచించారు. కేసీఆర్ 10 ఏళ్లలో 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే అప్పు చేసి అనేక అభివృద్ధి పనులు చేసి,ఆస్తులు సృష్టించారని తెలిపారు.17 నెలల్లో 1లక్ష 60 వేల కోట్ల అప్పు చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఒక్క ఇటుక అభివృద్ధి పని అన్న చేశావా అని ప్రశ్నించారు.అప్పుల విషయంలో తప్పుడు లెక్కలతో కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి నిందలు వేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్,ఎంపీ సురేష్ రెడ్డి,మాజి ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నవత సీడ్స్ గోలి నిరంజన్ రెడ్డికి స్వాగతం

- సత్యం సీడ్స్ మోహన్ రెడ్డి, జీఎంఆర్ సీడ్స్ గోపాల్ రెడ్డి
- గోలి నిరంజన్ రెడ్డికి స్వదేశ ఆగమన శుభాకాంక్షలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**



రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందిస్తూ విశ్వసనీయతను సంపాదించుకున్న సత్యం సీడ్స్, జిఎంఆర్ సీడ్స్ సంస్థ పరిమిత స్థాయిలో ప్రారంభమైన ఈ సంస్థలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక రైతులకు నమ్మకంగా సేవలందిస్తూ విత్తన రంగంలో గౌరవస్థానాన్ని సంపాదించింది. ఇన్నేళ్లలో పంటల ఉత్పాదకతను మెరుగుపరిచే లక్ష్యంతో విస్తృతమైన పరిశోధనలు, నాణ్యమైన ఉత్పత్తి పద్ధతులు అమలు చేస్తూ, సత్యం, జిఎంఆర్ సీడ్ నూతన విత్తన జాతులను అభివృద్ధి చేయడంలో ముందుండింది. ఈ సంస్థ ఉత్పత్తులు అనేక రాష్ట్రాలలో రైతుల అభినందనను పొందాయి. ఈ సందర్భంగా నవత సీడ్స్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గోలి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, “రైతుల నమ్మకమే బలమైంది. సత్యం సీడ్స్ జిఎంఆర్ సీడ్స్ తర తరాల కోసం కూడా సుస్థిర వ్యవసాయానికి అనుకూలంగా ఉండాలని” అన్నారు. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని ఆధునిక విత్తన జాతులను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు.



## ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు

**సూర్యాపేట,విశాలభారతి:**

పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతి, శ్రీ నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహం కు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీ లలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు సింగరీకొండ సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు,కోశాధికారి పోలా రాధాకృష్ణ, కమిటీ సభ్యులు సింగిరి కొండ రవీందర్, మీలా వాసుదేవ రావు, తోట శ్యాం ప్రసాద్, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి, చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కు మల్ల కృష్ణ,పబ్బతి వేణుమాధవ్, బచ్చు పురుషోత్తం,మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత,గుండా సుధా మాధురి,జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల,మిట్టపల్లి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ను ఆహ్వానించిన సేవాభారతి సభ్యులు

**నారాయణపేట, విశాలభారతి:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ని ఆహ్వానించనైనది.నారాయణపేట జిల్లాలో హెచ్ ఎస్ సి ఏ నిర్వహించు వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో 9 నుండి 23 సంవత్సరాల వయసున్న బాలబాలికలు నమోదు చేసుకోవాలని డివైస్ ఓ.వెంకటేశ్వర శెట్టి తెలిపారు .ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సేవా భారతి పాలమూరు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యులు రమణ తెలిపారు.ఈ శిబిరం మే 9న మినీ స్టేడియం నారాయణపేటలో ప్రారంభం కానుంది.క్రీడాకారులకు నెట్స్,జంబుకిట్స్,ఫిట్నెస్ సామాగ్రితో పాటు ప్రతిరోజు అరటిపళ్ళు,బిస్కెట్లు సమకూరుస్తున్నట్లు కమిటీ పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉమ్మడి జిల్లాస్థాయి 2డే లీగ్ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉన్నట్టు అదేవిధంగా జూన్ 25న నిర్వహించే హెచ్.సి.ఎ లీగ్ పోటీలకు ఎంపిక చేస్తారు.ఈ సదవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతిభ గల క్రికెట్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్ పాల్గొంటారు అని రమణ తెలిపారు.

## న్యాయవాది పోలె విష్ణు కు సన్మానం

**దేవరకొండ, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయవాది పోలే విష్ణు స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులు అయి మొదటి సారి దేవరకొండలో ఏకే లా అసోసియేషన్ కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా ఏకే లా అసోసియేషన్ చైర్మన్ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ వారికీ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దేవరకొండ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా వస్కుల శ్రీనివాస్ నూతనంగా నియమితులు అయిన సందర్భంగా వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నీరసనమెట్ల సుందరయ్య, ఇరిగి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఆశయం నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇందిరమ్మ లబ్ధిదారుల మంజూరు పత్రాలు పంపిణీ



**వాజేడు, విశాలభారతి:**

ప్రతి పేదవాడి ఆశయం నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ములుగు జిల్లా వాజేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడికి న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ప్రతి పేదవాడికి పథకాలు అందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఆయన అన్నారు. పక్క రాష్ట్రమైన చతిస్గడ్ రాష్ట్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం కొంతమంది మాత్రమే ఇంటికి లక్ష ఇరవై వేల రూపాయలు ఇచ్చి చేతులు దులిపేసింది పేదవాడు ఇల్లు కట్టలేక అప్పుల పాలై పోతున్నారని, కానీ మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేశామని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతమైన వాజేడు మండల పరిధి టేకులగూడెం గ్రామంలో 106 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా మాయ మాటలు చెప్పి కాలం గడిపారు తప్ప ఎటువంటి పని చేయలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంది. ప్రతి నియోజకవర్గానికి నాలుగువేల మందికి రాజీ యువ శక్తి పథకం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచల ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, జిల్లా ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రం మిశ్రా, వివిధ శాఖల అధికారులు మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో
# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వాజేడు, విశాలభారతి:**



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గొడ్డే సాయిబాబు చేరడం జరిగింది. మంత్రి కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై. గొడ్డే సాయిబాబు గతంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేసి విరామం పొందారు. ప్రజాసేవ చెయ్యాలనే సంకల్పంతో పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్, సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు, కళ్యాణ్ బాబు, వాజేడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వేశ్వరరావు,మాజీ సర్పంచ్ అల్లాడి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి పుష్పలత, మాజీ ఎంపీపీ శారద, నల్లగాసి రమేష్, చెన్నం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ పై హర్షం

**చౌటుప్పల్, విశాలభారతి:**

భారత హిందూ పౌరులను పహాల్గాం లో ఉగ్రవాదులు 26 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్లోని 8 ఉగ్రవాద శిబిరాలను లేపివేసిన భారత ఆర్మీకి చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తూ బానసంచ కాల్చడం జరిగింది. పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేయడమైనది దేశం గర్విస్తుందని దేశ పౌరులంతా త్రివిధ దళాల సైన్యనికి అండగా ఉంటారు. లక్షలాది మంది హిందు మహిళలను చెరచి పిల్లలను యువకులను నిర్ధాక్షణంగా చంపి పాకిస్తాన్లో 33 శాతం ఉన్న హిందువులు నేడు కేవలం 1శాతం శాతానికి పడిపోయిన పరిస్థితి చూస్తే అక్కడ హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో. అర్థమవుతుంది. అందుకే పాకిస్తాన్ భారత్ వైపు చూడకుండా చెయ్యాలి.పాకిస్తాన్ ను మూడు ముక్కలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆశిస్తున్నది.దశాబ్దాల తరబడి పాకిస్తాన్,బంగ్లాదేశ్ నుండి చోరబాటుదారులు భారత్ లోకి వచ్చి అంతర్గతంగా అనేక రాష్ట్రాల్లో హిందువుల పై దాడులు చేస్తున్నారు. ఇదే అదనుగా భారతలో అక్రమ చొరబాటు దారులని ఏరివేయాలని ప్రపంచానికిఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని తయారుచేసి అందిస్తున్న ఈ పాపిస్తాన్ని ప్రపంచపటంలో లేకుండా చేయాలని సైన్యాన్ని కోరుకుంటున్నాం. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో ఈ దేశం కోసం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేసి సఫలీకృతులైనారు. ఇదే అదనుగా పాకిస్తాన్ పై యుద్ధం చేయవలసిందేనని, సమీపంలో భారత్ వైపు ఏ దేశం చూడకుండా జవాబు ఇవ్వాలి. పాపిస్తాన్ ఉగ్రవాదుల వాదుల పాపాలు పండినవి,మూల్యం చెల్లించక తప్పదు భారత్కు అనుకూలంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భానాసంచా కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు,బత్తుల జంగయ్య గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్ చినుకుని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తుపదార్థాల జోలికీ వెల్లదు

**బాల్కొండ,విశాలభారతి:**

యువత మత్తు పదార్థాల జోలికీ వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో సి.ఐ.హేమరాణి అన్నారు.బుధ వారం భీమ్‌గల్ పోలీస్ వారి అధ్వర్యంలో భీమ్‌గల్,బడా భీంగల్,మెండోర,పురాణిపేట్ గ్రామాల్లో గంజాయి,డ్రగ్స్ సేవించడం,కల్తీ కల్లు త్రాగటం వలన వచ్చే దుష్పరిణామాలు, ఆనారోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ సిఐ సత్యనారాయణ, ఎస్సై మహేశ్,నిజామాబాద్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ దీప్ సింగ్, భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అజయ్ పవార్,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ మహేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు,విద్యావంతులైన గురువులు సూచించిన ప్రకారం మంచి ప్రవర్తనతో మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని యువత భవిష్యత్తును బంగారు మయం చేసుకునేందుకు మత్తు పదార్థాల జోలికి వెళ్ళ వద్దన్నారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ సేవించడం,కల్తీ కల్లు అమ్మిన కొనుగోలు చేసినట్లు కనబడితే వేంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలని అన్నారు.వారి వివరాలు గోప్యంగ ఉంటాయని తెలిపారు.



# ఇంకుడు గుంతలతోనే నీటి సంరక్షణ

- ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు

**మణుగూరు, విశాలభారతి:**

వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి.
- సమ్మె సన్నహాక జిల్లా సదస్సులో జాతీయ కార్మిక సంఘాల పిలుపు.

**సూర్యాపేట,విశాలభారతి:**

ఈనెల 20న కేంద్ర ప్రభుత్వ ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యాలయంలో జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జిల్లా సన్నహాక సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు వివిధ సంఘాల నాయకులు ఐ ఎన్ టి యు సి కాసాని పాపయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు హాజరై ఈ సదస్సుకు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర నాయకులు ప్రసాద్, ఐ ఎన్ టి యు సి జిల్లా కన్వీనర్ కాసర్ల శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు అప్పగించి ఆలోచన విరమించుకోవాలని , 50 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి కార్మికుడికి నెలకు 6,000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శ్యామల అశోక్, ఎస్.రాఘవరెడ్డి, సైదులు ,సిఐటియు జిల్లా నాయకులు ముత్యాలు, ఎలుక సోమయ్య ,సైదులు, సాయికుమార్, ఐ ఎన్ టి యు సి నాయకులు ముస్తఫా, శ్రీను, రవి వివిధ రంగాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు

## చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నూతనకల్, విశాలభారతి:**



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని పాలేరు వాగుపై 3.48 కోట్ల వ్యయంతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ చెక్ డ్యామ్ ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతోపాటు రైతులకు వ్యవసాయానికి కావలసిన సాగునీరు అందుతుందని దానితో రైతుల పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. అనంతరం ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం తేవడం జరిగిందని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు అమలు పరచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి ,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్,జై భీమ్ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి మధు, నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ మద్రు ప్రసాదరావు పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ ముట్టడికి
# రైతాంగం తరలి రావాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:**



ఐకెపి కేంద్రాలలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 8న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు అవుతున్న నేటికీ పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని లిఫ్ట్ చేసేందుకు లారీలు రాకపోవడంతో సమస్య తీవ్రంగా తయారైందన్నారు. మిల్లుల వద్దకు పోయిన ధాన్యాన్ని దిగుమతి వరద గతిన చేయాలన్నారు. తరుగు పేరుతో ఒక లారీకి 14 క్వింటాల ధాన్యాన్ని రైతుల వద్ద నుండి బలవంతంగా తీసుకుంటున్నారని దీనిని వెంటనే ఉపసంహరించాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## పరోటాలు సూపర్ టేస్ట్!

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ , టాలీవుడ్ లో తిరుగులేని నాయికగా దూసుకుపోతుంది. ఇంకా కోలీవుడ్ లో లాంచ్ అవ్వ లేదు. కానీ ఎప్పుడు లాంచ్ అవుతుందా? అని అక్కడ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందు కు డాడ్ బోనీ కపూర్ బ్యాకెండ్ లో మాస్టర్ ప్లాన్ చేస్తున్నారు. ఆయన ప్రణాళిక ప్రకారమే జాన్వీ ముందు కెళ్తుంది. ప్రస్తుతానికి బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేస్తోంది. అయితే జాన్వీకి ఖాళీగా ఉంటే స్నేహితులతో, కుటుంబంతో తిరగడం అంటే చాలా సరదా అట. స్నేహితులతో కలిసి కొత్త ప్రాంతా లకు నాలుగైదు రోజుల పాట వెళ్లడం చిన్న నాటి నుంచి ఉన్న అలవాటుగా చెప్పకొొచ్చింది. వీటన్నింటి కంటే చిన్నప్పడు టూర్ వెళ్లడం అంటే మహా సరదాగా ఉండేదంది. ఇంట్లో టూర్ వెళ్దామంటే అమ్మడు ఎగిరిగంతేసిదట. కుటుంబంతో కలిసి వ్యాన్ లో ప్రయాణం చేసిన రోజులు ఇప్పటికీ పదిలంగానే ఉన్నాయంది. రన్నింగ్ వ్యాన్ లో పరోటాలు... చపాతీలు , తేప్లాలు తింటు ప్రయాణం చేయడం అంటే ఎంతో ఇష్టం ఉండేదంది. ప్రయాణాల్లో ఆకలి ఎక్కువగా వేస్తుందంటారు? అది తాను కూడా ఎక్స్ పీరియన్స్ చేసానంది. రోజు ఇంట్లో తినడం కంటే ప్రయాణాల్లో ఇంకొంచెం ఎక్కువగా తింటానంది. అదే సమయంలో వ్యాన్ లో పాటలు వింటూ ప్రయాణం చేస్తే ఆ మజా వేరుగా ఉంటుందంది. జాన్వీ కూడా మంచి ఫుడీ. ఆ మధ్య ఫుడ్ పాయిజినింగ్ కారణంగా అస్వస్థకు గురైన సంగతి తెలిసిందే. చెన్నై నుంచి ముంబైకి ప్రయాణించే సమయంలో చెన్నై ఎయిర్ పోర్టులో ఫుడ్ కారణంగా అస్వస్తకు గురైనట్లు వార్తలొచ్చాయి.



## ప్రశాంత్ వర్మ యూనివర్స్ లోకి మెగా హీరో

మెగా వారసుడు వరుణ్ తేజ్ ప్రయోగాలు చేయడంలో ఏమాత్రం వెనుకడుగు వేయని హీరో. మెగా హీరోల్లో అతడు అందుకే స్పెషల్ అయ్యాడు. ఎంతో మంది హీరోలున్నా? ఎవరు చేయని ప్రయోగాలు చేసి తనకం టూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు. ప్రయోగాలన్నీ సక్సెస్ కానప్పటికీ వరుణ్ ఇమేజ్ మాత్రం ఎక్కడా చెక్కు చెదరలేదు. ఇది అతడి ప్రతిభకు తార్కాణం. డిఫరెంట్ జానర్ చిత్రాలు ఫెయిల య్యాయని వరుణ్ వెనక్కి తగ్గడం లేదు. డిఫరెంట్ కాన్సెప్ట్ లు ఏవీ తన దగ్గరకు వచ్చినా? బాగుంది అంటే నో చెప్పకుండా లాక్ చేస్తున్నాడు. తాజాగా వరుణ్ తేజ్ , ప్రశాంత్ వర్మ యూనివర్స్ లోకి అడుగు పెడు తున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. వేరు వేరు కథలతో సినిమాలు చేస్తూనే మరోవైపు తన యూనివర్స్ ని కూడా కంటున్యూ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి పెట్టుకున్నాడు. ప్రస్తుతం `కాంతార` ఫేం రిషబ్ శెట్టితో `జై హనుమాన్` చిత్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇది `హనుమాన్` కి కంటున్యూ గా వస్తున్న చిత్రం. దీన్ని యూనివర్స్ లో కి తీసుకొొచ్చి రకరకాల చిత్రాలు చేయడానికి సంక ల్పించాడు. ఇదే యూనివర్స్ లో భాగమవ్వాలని మెగాస్టార్ చిరంజీవి సైతం ఆశాభావం వ్యక్తం చేసారు. కానీ ప్రశాంత్ వర్మ ఆలోచనల్లో చిరంజీవి కనిపించలేదు. ఆయన లేకపోయినా వాళ్ల బ్బాయి వరుణ్ తేజ్ ఇప్పుడు ఇదే యూనివర్స్ లోకి ఎంటర్ అవ్వడం ఇంట్రెస్టింగ్. పీసీయూ నుంచి చాలా సినిమాలు చేసే అవకాశం ఉంది. అందులో ఓ చిత్రంలో వరుణ్ తేజ్ నటించే అవకాశాలున్నాయి. కానీ అదెప్పుడు జరుగుతుంది? అన్నది మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతం వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది పూర్తయిన తర్వాత పీసీయూ పై మరికొంత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.